శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కలువాయిలో భవానీ స్వాముల భిక్షాటన



**కలువాయి అక్టోబర్ 26 ప్రభాతవార్త** దేవిశరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా భవానీమాలాధరణ స్వీకరించిన భవానీ స్వాములు ఆనవాయితీగా కలువాయి గ్రామంలో గురువారం భిక్షాటన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి సన్నిధి లో పూజలు నిర్వహించి అమ్మవారి చిత్రపటాలతో విశేషంగా అలంకరించి భజన బృందాలు భజన నిర్వహిస్తు అమ్మవారి నామస్మరణతో గ్రామంలో ఇంటింటికి తిరుగుతు భిక్షాటన కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధికి చేరే ముందు సాంప్రదాయ బద్దంగా గ్రామంలో భిక్షాటన నిర్వహించి అనంతరం అమ్మవారి సన్నిధిలో పూజలు, అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుందని భవానీ స్వాములు తెలిపారు. ఈనెల 29 న విజయవాడ దుర్గమ్మ సన్నిధికి ఇరుముడితో బయలుదేరనున్నట్లు వారు తెలిపారు.

## అథ్లెటిక్స్ ఆటలకి వేదికగా ఆదాని వరల్డ్ స్కూల్



**ముత్తుకూరు, అక్టోబర్26, ప్రభాతవార్త** కృష్ణపట్నంలోని ఆదాని వరల్డ్ స్కూల్లో సిడిఎస్ఈ క్లస్టర్స్-7 అథ్లెటిక్స్ (బాయ్స్ అండర్-14/17/19) పోటీలను గురువారం ఉదయం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా వేదికను ప్రారంభించారు. ఆదాని వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ నేటి నుండి 29వరకు జరిగే ఈ అథ్లెటిక్స్ పోటీలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని సుమారు 60పాఠశాలల నుండి 800కి పైగా విధ్యార్థులు వారి కోచ్‌లతో హాజరౌతున్నారని తెలియజేశారు. ఇందులో భాగంఅ రన్నింగ్ రేస్, జావిలింగ్‌త్రో, షాట్‌పుట్, హైజెంప్, లాంగ్‌జంప్ లను నిర్వహించడం జరిగుతుందన్నారు. విద్యార్థుల యొక్క భద్రత నీ దృష్టిలో పెట్టుకుని అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధితోనే సంక్షేమం సాధ్యం



**నెల్లూరు అక్టోబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాలలో అభివృద్ధి సాధిస్తేనే, ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలను అందించగలగడం సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న నెల్లూరు ఆసుపత్రిలో ఉమ్మడి నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధిపై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా, పెన్నా, స్వర్ణముఖి నదుల అనుసంధానం చేయడం ద్వారానే ఉమ్మడి నెల్లూరు జిల్లాల నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుండి సుమారు 3వేల టీఎంసీల నీటిని కృష్ణానదిలోకి రప్పించడంలో వైసీపీ విఫలమైందన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వాలు నీటిపారుదల ప్రాజెక్టులపై పది నుండి 12శాతం నిధులను బడ్జెట్లో కేటాయిస్తే జగన్ 5శాతం కేటాయించి 3శాతంలోపే ఖర్చు చేసి సాగునీటి పారుదల ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందన్నారు. అన్నమయ్య, సోమశిల ప్రాజెక్టుల మరమ్మత్తులకు కూడా నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యంలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం విద్వేష రాజకీయాలతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. జనచైతన్య వేదిక ఉమ్మడి నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధిపై చేస్తున్న కృషిని శ్రీధర్‌రెడ్డి అభినందించారు. స్థానిక ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న నిధులను దారి మళ్ళించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్, ఐటి, సిఐబిలాంటి సంస్థల ద్వారా ప్రతిపక్షనేతలపై దాడులు నిర్వహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందన్నారు. శాసనవ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థపై పెత్తనం చేస్తూ సమాజాన్ని అవినీతిమయం చేస్తోందని వారు ఆరోపించారు. నెల్లూరు జిల్లాలో యానాదులు, ముస్లింలు అత్యంత వెనుకబడి ఉన్నారని వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక కృషి చేయాలన్నారు. పని సంస్కృతిని పెంచాలన్నారు. దేశంల, రాష్ట్రంలో నడుస్తున్న పరిస్థితులు మరో ఆరునెలలు కొనసాగితే భవిష్యత్తులో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఈ గోష్టిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జగసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, ప్రజాసైన్స్ ఉద్యమనేత జి మాల్యాద్రి, జనచైతన్య వేదిక కార్యదర్శి ఎం మాలకొండారెడ్డి, గాలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన వారు కోడూరు పాతపాలెంలో గుర్తింపు



**తోటపల్లిగూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త** బుధవారం మైపాడు సముద్ర తీరంలో గల్లంతైన మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు కైలాసం జోషి(33), రాహుల్ బూత్(19) గురువారం తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పాతపాలెం సముద్ర తీరంలో తేలియాడుతున్న ఇరువురిని స్థానికులు గుర్తించారు. అనంతరం ఎస్సై జంపాని కుమార్‌కు విషయం తెలియజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై జంపాని కుమార్ పరిశీలించి పోస్టుమార్టం నిమత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించారు. మీడియాతో ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ ఇద్దరు మధ్యప్రదేశ్ బలాగుత్ జిల్లాకు చెందిన వారని నెల్లూరుకు కూలి పనులు నిమిత్తం వచ్చి జీవనం సాగిస్తున్నారని, దసరా కావడంతో మైపాడు సముద్రం తీరం వద్ద వీళ్ళు గల్లంతైనట్లు ఆయన తెలిపారు.

## బుచ్చిలో వైభవంగా గంధమహోత్సవం



**బుచ్చి అక్టోబర్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఖాజానగర్‌లో అజెం ట్రస్టు తరపున స్థాపించబడి ఉన్న " ఆస్తానయోఖాదరియా" నుండి ఆస్తానా పీఠాదిపతి ఖాజా అబుల్ ఇర్ఫాన్ షాముహ్మద్ అబ్దుల్ అజీజ్ ఖాలిది వారి నాయకత్వంలో వైభవంగా గంధమహోత్సవం నిర్వహించారు. మేళతాళలతో అత్యంత వైభవంగా ఈ గంధమహోత్సవం నిర్వహించారు. సూఫీ సిద్దాంత మత గురువులు, భక్తులు, గ్రామ పెద్దలు ఈకార్యక్రమాంలో పాల్గోన్నారు. రాత్రికి పెద్దఎత్తున సహపంక్తి బోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మహఫిల్ సమా (భక్తి గీతాల పాట కచ్చేరి ) నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముస్లీం సోదరులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## మాలకొండ ఆలయం దర్శనవేళలు కుదింపు

**వలేటివారిపాలెం అక్టోబరు 26, ప్రభాతవార్త** ఈ నెల 28న శనివారం మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దర్శన వేళల్లో స్వల్పమార్పులు చోటు చేసుకున్నట్లు ఆలయ కమీషనర్ కె.బి.శ్రీనివాసరావు తెలిపారు. చంద్రగ్రహణం సందర్బంగా సాయంకాలం 4గంటలకు ఆలయ తలుపులు మూసివేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 29వ తేదీ తెల్లవారు ఝామున 1గం॥05నిమిషాలకు పాక్షికచంద్రగ్రహణం కనిపిస్తుందన్న వేదపండితులు, పంచాంగకర్తల సూచనలు, సలహాలు మేరకు సర్వజనశ్రేయస్సు దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు ఈ మార్పును గమనించి దర్శన ఏర్పాట్లు చేసుకోవాలని కమీషనర్ సూచించారు.

# ప్రతి పేదవాడికి సంపూర్ణ ఆరోగ్య భద్రత



**ముత్తుకూరు, అక్టోబర్26, ప్రభాతవార్త** జిల్లాలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, జిల్లాలో ఇప్పటివరకు 520సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం మండలంలోని దమ్మాయిపాలెంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మంత్రి పరిశీలించారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్‌ను పరిశీలించిన మంత్రి, స్పెషలిస్ట్ వైద్యులచే రోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు 2.50లక్షల మంది వైద్య సేవలు పొందారని, 1.70లక్షల మందికి వివిధ రకాల పరీక్షలు చేశారని, పదివేల మందికి శస్త్ర చికిత్సలకు రిఫరల్ ఆసుపత్రులకు పంపినట్లు చెప్పారు. కంటి పరీక్షలు కూడా నిర్వహించగా 90శాతం మందికి కంటి అద్దాలతో చూపు నయమవుతుందని, 10శాతం మంది శస్త్ర చికిత్సలు అవసరమవుతాయని వైద్యులు పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఏమి అవసరమో ఆలోచన చేస్తూ, గంటి గడప దాటి బయటకు రాకుండా అసాధారణ నిర్ణయాలతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి పేదల గడప వద్దకే తీసుకొచ్చారన్నారు. భారతదేశంలో ఎక్కడా కూడా ఇలాంటి కార్యక్రమాలు లేవని, మన రాష్ట్రంలోనే ప్రజలకు మంచి చేయాలని ఆలోయన చేస్తూ గొప్ప నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి వెంకటరమణయ్య, ఎంపీడీవో ప్రత్యూష, ఏఓ లక్ష్మణ్‌కుమార్, ఈఓపీఆర్‌డీ హేమంత్, తాహశీల్దార్ బాలకృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, వైద్యులు సునీల్‌కుమార్, హర్షిత, తులసి కుమారి, కృష్ణచైతన్య, రావుల వెంకటేశ్వర్లు, సందానీభాషా, మహిళా పోలీస్ పావని, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు.. దానిని అర్హులందరికీ కల్పించండి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్26, ప్రభాతవార్త** ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కని, దానిని అర్హులందరికీ కల్పించివలసిన బాధ్యత ఓటర్ల జాబితి సవర్ణ ప్రక్రియలో పాల్గొనే అధికారులు అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. గురువారం స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల బిఎల్‌వోలు, సూపర్వేజర్లు, ఏఈఆర్‌ఓలు, ఈఆర్వోలకు సమ్మరీ రివిజన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల జాబితా తయారీలో జాగ్రత్తలు, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, క్లైమ్స్, అబ్జెక్షన్స్ పరిష్కారం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాప్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల ముసాయిదా జాబితా ఈ నెల 27న ప్రచురితమవుతుందని, అప్పటి నుండి జనవరి 5వరకు రెండు నెలలపాటు క్లైమ్స్, అబ్జెక్షన్స్ వస్తాయి కనుక వాటిని పరిష్కరించి అర్హులకు ఓటర్లు జాబితాలో స్థానం కల్పించాలన్నారు. అనర్హులకు చోటు లేకుండా తప్పులు లేని మంచి ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. ఈ ప్రక్రియ అంతా సక్రమంగా, సజావుగా జరగాలన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛంగా వుంటే 50శాతం ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లేనన్నారు. జనాభా కనుగుణంగా ఓటర్లు, స్త్రీ, పురుషులు ఓటర్ల నిష్పత్తి, 18,19 సంవత్సరాల యువత శాతం సక్రమంగా ఉండే విధంగా చూడాలన్నారు. ఎన్నికల విధులలో క్రమశిక్షణతో పని చేయాలని, నిర్లక్ష్యంగా పనిచేస్తే తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్నికల సంఘానికి నివేదించవలసి ఉంటుందన్నారు. ముసాయిదా జాబితా రేపు ప్రచురితం అవుతున్నదని, అప్పటి నుండి రెండు నెలలపాటు ధరఖాస్తులు వస్తూనే ఉంటాయి కనుక ఏ రోజు వచ్చిన ఫారమ్స్‌ను ఈ రోజే పరిష్కరిస్తే ఇబ్బందులు ఉండవన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 4,5తేదీలు, డిసెంబర్2,3 తేదీలు ఓటర్లను చేర్చడానికి ప్రత్యేక క్యాంపెయిన్ జరుగుతుందని, ఈ రోజులల్లో బిఎల్‌వోలు, బిఎల్ఎలు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉండి ఓటర్లను నమోదు చేయాలన్నారు. ఈ సారి ఎన్నికల సంఘం 80సంవత్సరాలు దాటిని వారికి ఇంటి వద్దనుండి ఓటు వేసే అవకాశం కల్పించిందన్నారు. దీనిపై బిఎల్వోలు దృష్టిపెట్టి వృద్ధులపై ఓటర్ల ఈ అవకాశం వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న, ఉదయగిరి, ఆత్మకూరు ఈఆర్వోలు ప్రేమ్‌కుమార్, మధులత, తాశీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్‌తో విద్యార్థులలో స్ఫూర్తి





**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 26, ప్రభాతవార్త** నగరంలోని పోలీసు గ్రౌండ్ నందు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా దాదాపు 1000 మంది స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ ఫోగ్రాంను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ ప్రధానంగా పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పడమే ప్రధాన లక్ష్యమని తెలిపిన జిల్లా ఎస్పీ. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకు, చిన్నారులతో సరదాగా ముచ్చటించి పరికరాల పనితీరు, పోలీసు శాఖకు సంబంధించిన పలు విషయాలపై స్వయంగా అవగాహన కల్పించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసు శాఖ వారు ఉపయోగించే బాంబ్ డిస్పోజల్ టీమ్ పరికరాలు, డ్రోన్లు, డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, దిశ, సీపీఆర్ చేసే విధానం, కమ్యూనికేషన్, ఎక్యూప్‌మెంట్ వాడే విధానం, విపత్తుల సమయాలలో పోలీసు వారు కమ్యూనికేషన్ చేసే తీరును విపులంగా వివరించారు. విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను వివరించి, అందరూ మంచి ప్రవర్తనతో జీవించాలని, మంచి లక్ష్యంతో ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజలకు సేవలందించాలని కోరి, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ఎస్పీ. అమరవీరుల వారోత్సవ కార్యక్రమాలు పిల్లలకు ఎంతగానో ఉపయోగపడి, భవిష్యత్తులో వారు కూడా ఎంతో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడి, ప్రజా సేవలో ముందుండి నడవడానికి ఉపయోగపడతాయని వెల్లడించిన జిల్లా ఎస్పీ. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ వాహనం, 207 వజ్ర వాహనం, మెటల్ డీటెక్టర్, డ్రాగన్ లైట్, రాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్ మ్యాన్‌ప్యాక్ సెట్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, సెల్ జామర్, దిశా యాప్, దిశా వాహనాల గురించి, పనిచేయు విధానం గురించి విద్యార్థులకు, ప్రజలకు వివరించారు. ఆసక్తిగా తిలకించి పలు సందేశాలు నివృత్తి చేసుకున్న విద్యార్థులు, ప్రజలు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తోటపల్లిగూడూరు ఎంపీడీఓగా ప్రత్యూష

**నెల్లూరు అర్బన్, అక్టోబర్26, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న వెంకటాచలం, తోటపల్లిగూడూరు, దుత్తలూరు ఎంపీడీఓలకు డీఎల్‌డీఓలుగా పదోన్నతి కల్పిస్తూ నెల్లూరు జిల్లా పరిషత్ సీఈఓ బి.చిరంజీవి ఆదేశాలు జారీ చేశారు. వెంకటాచలం ఎంపీడీఓగా పనిచేస్తున్న ముద్దా సుస్మిత నెల్లూరు జిల్లా పరిషత్ ఆఫీసర్ కార్యాలయం, తోటపల్లిగూడూరు మండలం ఎంపీడీఓ కే.హేమలత నెల్లూరు అర్బన్ డవలప్‌మెంట్ అధారిటి(ఎన్‌యుడీఏ) అకౌంట్ ఆఫీసర్‌గా దుత్తలూరుకు చెందిన ఏ.నిర్మలాదేవి నెల్లూరు బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా ఎల్‌డీఓ హోదాలో పదోన్నతులు కల్పించారు. ఈ క్రమంలో సంబంధిత మండలాలలో తత్కాలిక ఆదేశాలతో ఎంపీడీఓలుగా తోటపల్లిగూడూరుకు ముత్తుకూరు ఎంపీడీఓ కే.ప్రత్యూష, వెంకటాచలం మండలానికి షేక్ ముజుబున్నీ బేగం, ముత్తుకూరు మండలానికి సీహెచ్ లక్ష్మణ్‌కుమార్ దుత్తలూరు మండలానికి అక్కడ పనిచేస్తున్న ఈవో అండ్ పీఆర్‌డీఎం సాయిప్రసాద్‌లను నియమిస్తూ సీఈఓ సంబంధిత బాధ్యులకు ఆదేశాలు జారీ చేశారు.

# చిన్నవయసు నుండే రహదారి భద్రత ఆవశ్యకతను తెలియజేయాలి



**కావలి రూరల్ అక్టోబర్26 ప్రభాతవార్త** చిన్నవయస్సు నుండే రహదారి భద్రత ఆవశ్యకతను తెలియచేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ అండ్ ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖామాత్యులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలియచేశారు. కావలి రూరల్ మండలం రుద్రకోట జాతీయ రహదారి ప్రక్కన 5ఎకరాల సువిశాల విస్తీర్ణంలో నిర్మించిన ప్రాంతీయ రవాణాశాఖ నూతన కార్యాలయ భవనాన్ని గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులను కూడా పెద్దఎత్తున చేపట్టి ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలియచేశారు. ప్రజలకు అవసరమైన రవాణా సేవలను ఒకేచోట నుండి అందించే కార్యక్రమంలో భాగంగా కావలి సమీపంలో 5ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ప్రాంతీయ రవాణాశాఖ నూతన భవనాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలియచేశారు. చిన్నవయసు నుండే రహదారి భద్రత గురించి స్పష్టమైన అవగాహన ఉంటే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గించే అవకాశం ఉందన్నారు. నూతనంగా నిర్మించిన కావలి రవాణా శాఖ ప్రాంతీయ కార్యాలయంను అన్ని రకాల రవాణా సేవలతో మోడల్ కార్యాలయంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రవాణాశాఖ ద్వారా అర్హులైన అందరికి వాహనమిత్ర పథకం అమలుచేస్తుందన్నారు. వివిధ విభాగాల ద్వారా అన్ని వర్గాలవారికి ఆర్థికంగా చేయూత అదించాలన్న తపన పడే ప్రభుత్వం తమదన్నారు. జిల్లాలో రవాణాశాఖ సమర్థవంతంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిసి శ్రీచందన, ఆర్టీఓ సుధాకర్‌రెడ్డి, ఎంవిఐలు, ఏఎంవిఐలు, రవాణాశాఖ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన వైసిపి కన్వీనర్ సతీష్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మహేంద్రను మండల వైసీపి కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి కలిసి శాలువాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతల గురించి ఆయన కొద్ది సేపు చర్చించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వైసిపినాయకులున్నారు.

## ఖాదీపర్‌నేషన్-ఖాధీఫర్‌ప్యాషన్

**బుచ్చి అక్టోబర్ 26 ప్రభాతవార్త** ఖాదీఫర్‌నేషన్- ఖాదీఫర్‌ఫ్యాషన్ కార్యక్రమాన్ని దగదర్తి మండలంలోని నారాయణపురం ( దక్షణమిట్ట ) ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చీదరాల చెన్నయ్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. " ఖాధీమహోత్సవ" ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్దులకు వకృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహాత్మాగాంధీ ప్రచారం చేసిన ఖాదీని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం అక్టోబర్ 16 నుండి 31 వరకు " ఖాదీమహోత్సవ " కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఖాధీవస్త్రం గురించి యువత తెలు సుకునేలా ప్రోత్సహించడమే ఖాదీ మహోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఖాదీ పర్యావం ణానికి, మన శరీరానికి, ఎంతో మేలు చేస్తుందని కనుకనే ఖాదీ ఉత్పత్తులను వినియోగించుకోవాలని ప్రచా రం కోరుతోంది. ఖాదీకి ఆదరణ రావాలని మనప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆకాంక్షించారు. ఖాధీ ఎంతో ప్రాముఖ్యత కలిగినది, మన సంస్కృతి, తో ముడిపడి ఉందని ఇది పాత కాలానికే కాక ఇప్పుడు ట్రెండ్‌గా మారిపోయిందని అన్నారు. ఈకార్యక్రమంలో వి. వెంకటయ్య, ఎం .గోవర్దన్, ప్రసాద్, రంగయ్య, స్వయం సహాయక గ్రూప్ సభ్యులు పాల్గోన్నారు.

## అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి



**సైదాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వెంకటగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పంటా శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అక్రమ తెల్లరాయి వెంటనే నిలిపివేయాలంటూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ తెల్లరాయి తవ్వకాలపై కాంగ్రెస్ పార్టీ దశల వారీగా ఉద్యమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కాని అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. అక్రమమైనింగ్‌కు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఈ పంట ముసాయిదా జాబితా ప్రదర్శన




**సైదాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త** పంట వేసిన ప్రతి రైతు యొక్క పంట వివరాలను ఈ పంటలో నమోదు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి హైమావతి తెలిపారు. సైదాపురంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో గురువారం ఈ పంట ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ 2023 ఖరీఫ్ నందు పంట వేసిన రైతుల వివరాలను నమోదు చేసి ఈకేవైసీ కూడా చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల నందు ఈ ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగిందని రైతులకు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఆమె తెలిపారు. గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్, వ్యవసాయ సహాయకురాలు పుష్ప రైతులు ఉన్నారు.

## అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**సైదాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త** మండల పరిధిలోని పోతేగుంట గ్రామంలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ మెంట్ భూముల్లో తెల్లరాయి తవ్వకాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలిసంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతేగుంట గ్రామంలో ఉన్న సర్వే నెంబరు 561లో 2 ఎకరాల 30 సెంట్లు తనకు సంబందించిన ప్రభుత్వ అసైన్డ్ మెంట్ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా యంత్రాల సహాయంతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని, స్థానికులు సమాచారం అందించారని వెంటనే పొలాన్ని పరిశీలించగా ఆ ప్రాంతమంతా తెల్లరాయి తవ్వకాలు నిర్వహించి పెద్దపెద్ద గుంతలు చేసి వ్యవసాయానికి పనికి రాకుండా చేశారని, తలారి స్థానికులతో కలిసి బుధవారం రాత్రి ఇటాచి మిషన్‌ను వెంబడించి పట్టుకుని పోలీసులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరడం జరిగిందని ఆయన తెలిపారు.

## పేదకుటుంబాలకు మాంగల్యాలు బహుకరణ



**బిట్రగుంట, అక్టోవర్26, ప్రభాతవార్త**ఃబోగోలు మండలంలోని ఎస్. జి. వి కండ్రికలో నిరుపేదలైన రెండు కుటుంబాల్లోను దగదర్తి మండలం అనంతవరం లైన్స్ నగర్‌లో ఒక కుటుంబంలో జరిగే వివిహమహోత్సవానికి పి. ఎస్. ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ తరపున బంగారు మంగళసూత్రాలను వితరణగ బహూకరించినట్లు ట్రస్ట్ సభ్యులు పసుపులేని వెంకటేశ్వర్లు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ పసుపులేని సుదాకర్‌రావు తరపునవారి కుటుంబాలను ఆశీర్వదిస్తు ఆయన ఆదేశాల మేరకు వీటిని అందజేయడం జరిగిందన్నారు.

## క్రాప్‌పంట నమోదు వివరాలు సరిచూసుకోండి

**బిట్రగుంట, అక్టోబర్26, ప్రభాతవార్త**ఃబోగోలు మండలంలోని ఈఏడాది ఖరీప్‌కు సంబందించి క్రాప్‌పంట నమోదు వాటి వివరాలు సోషల్ ఆడిట్‌కోరకు రైతు బరోసాకేంద్రాలలో జాబితాలను అందుబాటులో వుంచడం జరిగిందని మండల వ్యవసాయశాఖాదికారిణి ఎస్ విజయలక్ష్మి తెలిపారు. ఈజాబితాలలో విస్తీర్ణము పంటపేరు ఖాతానంబర్ సర్వేనంబర్ రైతుపేర్లు ఏవైనా పొరపాట్లువంటే తమ దృష్టికి తీసు కువస్తే సరిచేయడం జరుగుతుందని రైతులు ఆజాబితాల్లి పరిశీలించుకోవచ్చని ఆమె సూచించారు.

## కొడవలూరు మండలలో " జగనన్నకు చెబుదాం" కార్యక్రమం

**కొడవలూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహిస్తున్న " జగనన్నకు చెబుదాం"(స్పందన) కార్యక్రమాన్ని కొడవలూరు మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణ నందు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. కొడవలూరు మండల పరిధిలోని గ్రామ ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయాలని అయన కోరారు. మండలలోని ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృతి



**సైదాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త** మండల పరిధిలోని చీకవోలు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త చీకవోలు దశయ్య(47)గుండె పోటుతో గురువారం మృతి చెందినట్లు మండల టీడీపీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ టీడీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టు చేసిన నేపథ్యంలో చీకవోలు దశయ్య మనస్తాపానికి గురై గుండెపోటుతో ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడని వెంటనే ఆసుపత్రికి తరలించే లోపే మృతిచెందాడని మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## హిందు సాంప్రదాయాలపై ధర్మప్రచార వారోత్సవాలు



**సైదాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త** హిందు ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా సైదాపురం మండలంలో హిందు సాంప్రదాయాలపై గురువారం ప్రచార రథంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సైదాపురంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో పెంచలకోనలో వెలసి ఉన్న శ్రీ పెనుశెల లక్ష్మీనరసింహస్వామి వార్ల కళ్యాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో మండలంలో ఉన్న భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

## కూలీ రేట్లు పెంచాలి.. హమాలీ కార్మికుల నిరసన



**కోవూరు, అక్టోబర్26 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు సెంటర్ ప్రాంతంలో చుట్టుపక్కల ఉన్న ప్రైవేట్ గోదాముల్లో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న హమాలీ కార్మికులు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మె నిర్వహిస్తున్నా యాజమాన్యంలో ఎటువంటి స్పందన లేకపోవడంతో గురువారం బీడబ్ల్యూసీ గోదాము ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర సీఐటీయూ కార్యదర్శి జి. నాగేశ్వరరావు, సీపీఎం మండల కార్యదర్శి శేషయ్యలు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టకుండా మొండిగా వ్యవహరించడం మంచి పద్దతి కాదన్నారు. ఇప్పటికే అనేక దఫాలుగా చర్చలు జరిపినా ఫలితం లేదన్నారు. ఈ స్థితిలో కార్మికులు ఆందోళన పడ్డారన్నారు. జిల్లాలోని అన్ని గోదాముల్లో బస్తాకు 7 రూపాయలు కూలీ ఇస్తుంటే ఇనమడుగు సెంటర్‌లోని గోదాముల్లో మాత్రం కేవలం 2.90 రూపాయలు మాత్రమే ఇస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. గత 30 సంవత్సరాలుగా ఈ గోదాముల్లో స్థానిక కార్మికులు పనిచేస్తుంటే వారిని కాదని ఇతర రాష్ట్రాల నుంచి హిందీ కార్మికులను తీసుకువచ్చి స్థానికులకు అన్యాయం చేయడం మంచి పద్దతి కాదన్నారు. సీపీఎం నగర కార్యదర్శి కె. శ్రీనివాసులు, సీఐటీయూ నాయకులు ఎస్ అంకయ్య, దామోదర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, హరి, ఆదయ్య, మధు, చింటూ , వెంకయ్య తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న కాటంరెడ్డి



**కోవూరు, అక్టోబర్26 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు, నేతాజీ నగర్ ప్రాంతానికి చెందిన వి. సూబ్బరావు, సరోజనమ్మ దంపతులు జీవిస్తున్నారు. ఇటీవల కాలంలో సుబ్బారావు కార్యన్సర్ వ్యాధితో మరణించారు. సరోజనమ్మకు ఎవరూ లేక ఇబ్బందులు పడుతున్న విజయాన్ని స్థానిక వైసీపీ నాయకుల ద్వారా తెలుసుకున్న డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి గురువారం రూ. 10 వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సరోజనమ్మ కాటంరెడ్డి దినేష్‌రెడ్డికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, వైసీపీ నేతలు బాల వీరయ్య, మున్వర్ ఖాన్, తులసి, తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి



**కోవూరు, అక్టోబర్26 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులు, బాలింతలు ప్రభుత్వం అందించే వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఆరోగ్య కిట్లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. స్థానిక జేబీఆర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ స్టాల్‌ను ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ కిట్లలో బలవర్ధకమైన పోషకాలు ఉన్నాయని, దీనిని వారు తప్పక తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయని, అంగన్‌వాడీ కార్యకర్తల సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీడీవో శ్రీహరి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, వేమారెడ్డి శివకుమార్‌రెడ్డి, నేతలు కె. ప్రసాద్, వైద్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

## ఈ నెల 26 నుండి 29 వరకు ఆర్‌బికెలలో సామాజిక తనిఖీ

**కలువాయి అక్టోబర్ 26 ప్రభాతవార్త** ఈనెల 26 నుండి 29 వరకు మండలంలోని అన్ని ఆర్‌బికెలలో 4 రోజులుపాటు ఖరీప్ 2023 పంట నమోదు పై సామాజిక తనీఖీ కోసం ప్రదర్శించడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి ఇ. ప్రతీప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీప్ 2023లో 4422/23 ఏకరాలలో 1603 మంది రైతులకు పంట నమోదు చేయడం జరిగిందని జరగనున్న గ్రామ సభలలో ముసాయిదా జాబితాకు రైతుల వివరాలను ఆర్‌బికెలలో చదివి వినిపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు ముసాయిదా జాబితాను పరిశీలించి అభ్యంతరాలను తెలియజేసి సవరణకోసం ఆర్‌బికె కేంద్రాలలోను విఏలను సంప్రదించి అభ్యంతరాలను వ్రాత పూర్వకంగా తెలియజేయాలని ఆయన ఈ సందర్బంగా సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉయ్యాలపల్లి, బద్వేల్, మాదన్నగారిపల్లి, ఆర్‌బికెలలో రైతులు సిబ్బందితో కలిసి ఈకార్యక్రమంలో పాల్గోన్నారు.

## దేవరగట్టు బన్ని ఉత్సవం పాత మూఢాచారం

**కావలి రూరల్ అక్టోబర్26 ప్రభాతవార్త** దేవరగట్టు బన్ని ఉత్సవం పాత మూఢాచారం అని కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా దేవరగట్టు బన్ని ఉత్సవంలో రింగుకర్రలతో, దివిటీలతో జరిగిన కొట్లాట రక్తసిక్తమై ముగ్గురు మరణించడం జరిగిందని వందలమంది రక్తగాయాలపాలైనారని, కర్నూలు జిల్లాలో ఉత్సవ విగ్రహాలను దక్కించుకునేందుకు దురాచారంగా జరగుతువస్తున్న ఈ ఉత్సవంలో వెయ్యిమంది పోలీసులున్నా ఈ కొట్లాటను ఆపలేకపోయారని ఇలాంటి మూఢాచారాలను నిషేధించాలని జెవివి తరఫున ఆయన డిమాండ్ చేశారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి

**కావలి రూరల్ అక్టోబర్26 ప్రభాతవార్త** పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఎస్టీ కాలనీల్లో నివసిస్తున్న మైనర్ బాలికలకు మైనర్ వివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక కార్యకర్త మరియు లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ సాయిప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. వివాహాల నిర్ధిష్ట వయస్సు అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరం ఉండేవిధంగా ప్రభుత్వంవారు ప్రకటించి ఉన్నారని తెలియచేశారు. ఈ వయసు వచ్చిన తరువాత వివాహం చేసుకుంటే వారి ఆరోగ్యం, శారీరకంగా, ఆలోచనాపరంగా ఒకరినొకరు అర్ధం చేసుకుని మంచి సంసార జీవితాన్ని గడపవచ్చునని తెలియచేశారు. అలా కాకుండా తక్కువ వయసులో వివాహాలు చేసుకుంటే ఆరోగ్యపరంగా కాని, ఇతర ఒత్తిడిలకు గురై తద్వారా అనేక సమస్యలు తలెత్తుతాయని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. బాల్యవివాహాలు చట్టరిత్యా నేరమని అటువంటి వివాహాలను చేపట్టినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వంవారు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి అక్షరాస్యత శాతాన్ని పెంచి అలనాటి చరిత్రవీరులైన నాయకుల ఆశయాలైన మైనర్ వివాహాల రద్దు అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని బాల్య వివాహాలను నిరోధించడంలో అన్ని ప్రభుత్వ శాఖలు బలంగా పనిచేసి బాల్యవివాహాలను అరికట్టాలని కోరారు.

## కొమరికలో జగనన్న ఆరోగ్య సురక్ష

**ఇందుకూరుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త** మండలంలోని కొమరిక గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో అధికారులు, స్థానిక వైకాపా నేతలు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌ఎస్‌సీ వైద్యబృందం అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, వైకాపా నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ క్యాంపులో ఎంపీడీఓ నాగేంద్ర బాబు, ఎంపీటీసీ సీహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కే. సురేంద్ర, వైసీపీ రైతు మండల అధ్యక్షులు గూడూరు శివకుమార్‌రెడ్డి, మండల జనార్ధన్ గూడూరు సురేష్, వై. నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సింధూర సచివాలయ ఏఎన్ఎం నీలిమ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనం కోసమే ఈ పంట నివేదిక

**ఇందుకూరుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త** ఇందుకూరుపేట బీట్ 2/2 రైతు భరోసా వ్యవసాయాధికారులు సూచన రైతుల ప్రయోజనం కోసమే. ఈ పంట 2023 నివేదిక ప్రవేశపెట్టినట్లు వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. గురువారం స్థానిక నేత కైలాసం శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా కేంద్రం 2/2లో వ్యవసాయాధికారి ఎం. రఘునాథరెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు. ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 618 8 ఎకరాల విస్తీర్ణం(వ్యవసాయశాఖ మరియు ఉద్యానశాఖ) సంబంధించి 1833 మంది రైతులను ఈ పంటలో నమోదు చేయడం జరిగిందన్నారు. మండలంలోని ప్రతి రైతు వారి వారి గ్రామాలలో రైతు భరోసా కేంద్రంలో తమ పేర్లను పరిశీలించుకోవాలని కోరారు. ఇందులో నమోదైన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, హార్టికల్చర్ సహాయకులు ఝాన్సీ, మాదయ్యలు పాల్గొన్నారు.

## కోడూరు సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష




**తోటపల్లిగూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త** మండలంలోని చెన్నపల్లిపాలెం హైస్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సొసైటీ బ్యాంకు చైర్మన్ కావలిరెడ్డి హరిచంద్రరెడ్డి, ఆగాల శ్రీనివా సులురెడ్డి, మాచిరెడ్డి చిన్న బుజ్జిరెడ్డితో కలిసి పరిశీలించారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్‌ను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా హరిచంద్రరెడ్డి, ఎంపీడీఓ హేమలత మాట్లాడుతూ ఏ ఒక్కరూ కూడా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, ప్రాథమిక స్థాయిలోనే ఆరోగ్య సమస్యలను ఇంటి వద్దకే వెళ్లి తెలుసుకొని మెరుగైన చికిత్స అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శ్రీ పథకంలో వైద్యం చేయించుకున్న రోగులకు సంబంధించి నిరంతరం వైద్యులు పర్యవేక్షణ, మందుల పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఆరోగ్య సమస్యలను గుర్తించిన వారిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు తరలించి ఉన్నత స్థాయి వైద్యం అందేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ రవిచంద్ర, వీఆర్వో హరిబాబు, తేలుమేటి విజయ్, వరిగొండ కోడూరు పీహెచ్‌సీ వైద్యులు నరసింహారావు, నరేష్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సోమయ్యగారి రాముని పరామర్శించిన మాలేపాటి

**కావలి రూరల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయితీ రామచంద్రాపురం గ్రామానికి చెందిన సోమయ్యగారిరాము ఇటీవల అనారోగ్యానికి గురై రెండుకాళ్లు చచ్చుబడి ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నందున కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇచ్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు గురువారం వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆయన అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరి వెంట రూరల్ మండల టిడిపి అద్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు సోమయ్యగారి రమణ, జయరామ్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మంగళ సూత్రాన్ని బహుకరించిన పియస్ఆర్ ట్రస్ట్



**కావలి అక్టోబర్26 ప్రభాతవార్త** దగదర్తి మండలం లయన్స్‌నగర్ గ్రామానికి చెందిన కర్రా రవి, కొండమ్మల కుమారుడు కర్రా మధు-కోడలు మధులతల వివాహ మహోత్సవం సందర్భంగా పసుపులేటి సుధాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ ఆదేశాల మేరకు గురువారం ట్రస్ట్ సభ్యులు మంగళ సూత్రాన్ని బహుకరించడం జరిగింది. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పియస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## తీవ్ర వర్షాభావం అన్నదాతల ఆందోళన



**మనుబోలు, అక్టోబర్26, ప్రభాతవార్త:** మండలంలో తీవ్ర వర్షాభావం రైతలను ఆందోళనకు గురి చేస్తుం ది. ఈ ఏడాది లోటు వర్షపాతం రైతులకు శాపంగ మారింది. అక్టోబర్ నెల్లో చినుకుజాడ కనిపించ లే దు. వ ర్షాలతో బిజిబిజిగా వుండాల్సి న రైతన్నలు వానకోసం ఆకాశంవైపు చూస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగ ఇదేపరిస్తితి కొన సాగుతుంది. బండేపల్లి కండలేరు కింద రైతల్లో దిగులు అలుముకుంది. నీళ్ళతో కళకళలాడాల్సి న బండేపల్లి కాలువ ఎండిపోయి దర్శనమిస్తుంది. వర్షంలేక సేద్యం సాగక రైతు పనులులేక వ్యవసాయ కూలీలు విల విల లాడుతున్నారు. కరువుచాయలు అలుముకొనే పరిస్తితి కనిపిస్తుంది. అక్టోబర్ నెలలో ఇలాంటి పరిస్తితి ఎపుడు చూడలేదని రైతలు వాపోతున్నారు తెలుగుగంగ సోమశిల జలాశయాల్లో డెడ్ స్టోరేజికి చేరుకు న్నా యి. బంగాళాఖాతంలో తుపానురావాలని వర్షంకురియాలని అన్నదాతలు వేయి దేవుళ్ళకి మొ క్కుకుంటున్నారు.

## నేడు మూడుచోట్ల కలుసోద్వాసన



**మనుబోలు, అక్టోబర్26, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మనుబోలులో శుక్రవారం రాత్రి మూడుచోట్ల దేవీ శరన్నవరాత్రి ఉత్స వాలలో బాగంగ కలిసోద్వాసనకు ఏర్పాట్లుచేస్తున్నారు. మనుబోలు, కోదండరామపురం మహిళామండలి, పోలేరమ్మ గుడివద్ద కలుసోద్వాసన గ్రామోత్స వాలు నిర్వహించేందుకు దశర కమిటి ఏర్పాటు చేస్తుంది. ఇప్పటికే బారీ ఎత్తున లైటింగు 8రోజులు అమ్మ వారిని వివిద అలంకారాలు చేశారు. అమ్మవారి ఊరేంగిం పుతోపాటు తెనాలి బాండ్ డిస్కో, బాణాసంచ శుక్రవారం రాత్రి కన్నుల పండుగగ దశర సాస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి.

## ప్రజలందరికి వైద్యాన్ని అందించాలన్నదే సియం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం



**కావలి అక్టోబర్26 ప్రభాతవార్త** ప్రజలందరికి సంపూర్ణ వైద్యాన్ని అందించాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలియచేశారు. కావలి పట్టణంలోని కచ్చేరిమిట్ట హెల్త్ సెంటర్‌నందు గురువారం 20, 21, 24, 27వ వార్డులకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని విచ్చేసిన రోగులతో వారి ఆరోగ్యసమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం పౌష్టికాహారాన్ని బాలింతలకు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి వాటిని సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని తెలియచేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కూడా తెలుసుకోవడం జరిగిందని తెలియచేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఒక్కరికి కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజల అభ్యుననతి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా ఉండి రానున్న ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమీషనర్ జి. శ్రావణ్‌కుమార్, వైసిపి కావలి పట్టణ అద్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, వైసిపి నాయకుడు పందిటి కామరాజు, షేక్. షాహుల్ హమీద్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, షేక్ చెన్నయ్య, వైద్యులు, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్గో వ్యాపారాభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలి




**కావలి అక్టోబర్26 ప్రభాతవార్త** ఎపియస్ ఆర్‌టిసి పార్శిల్ రవాణా విభాగం, కార్గో అభివృద్ధికి సిబ్బంద కృషి చేయాలని కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రావూరి శ్రీనివాసరావు తెలియచేశారు. కావలి బస్‌డిపోలో డోర్‌డెలివరి వారోత్స వాలను గురువారం డిపోమేనేజర్ రావూరి శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడారు. 2017 సంవత్స రంలో కార్గో విభాగాన్ని ఆర్టీసీ ప్రారంభించగా అది అతివేగంగా అభివృద్ధి చెందుతూ 2022-23 సంవత్స రానికి 160.20కోట్ల ఆదాయాన్ని సంపాదించిందని తెలియచేశారు. 2021 సంవత్స రంలో డోర్‌డెలివరి సదుపాయాన్ని కార్గోలో కల్పించబడిందని ఈ విషయాన్ని వినియోగదారులవద్దకు తీసుకు వెళ్లాలని ఆర్టీసి సిబ్బందిని కోరడం జరిగింది. వచ్చేనెల 25వ తేదీవరకు డోర్‌డెలివరి మాసోత్స వాలు నిర్వహిస్తామని తెలియచేశారు. అతి తక్కువ ధరలతో, అతి తక్కువ సమయంలో ఇంటివద్దకు 50కిలోలలోపు బరువున్న పార్శిళ్లను అందచేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్ కెవిఆర్ బాబు) కార్గో ఇన్‌చార్జి డి రవిప్రకాష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్షా శిబిరాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య శిబిరాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వైద్య శిబిరాలను ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటున్నారని, కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలోనే ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతోనే వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఇది వరకే ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. పనిచేసే ముఖ్యమంత్రిని ప్రజలు గుర్తించి మరలా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో భారతదేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ప్రతి గడపకు ఎమ్మెల్యేలు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అని ఆరా తీసిన పరిస్థితి ఎక్కడా లేదన్నారు. అటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు మరలా ఆశీర్వదించాలన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయని ఎన్నో పథకాలను ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అన్నారు. అటువంటి ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వాదం కావాలన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని తిరిగి అత్యంత మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీడీవో శ్రీహరి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, వేమారెడ్డి శివకుమార్‌రెడ్డి, నేతలు కె. ప్రసాద్, వైద్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు. ఈ సందర్భంగా కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించారు.

## అభివృద్ధి సంక్షేమమే వైసీపీ లక్ష్యం



**ముత్తుకూరు, అక్టోబర్26, ప్రభాతవార్త** తొలుత ఈపూరు గ్రామంలో సిమెంట్ రోడ్లు, సైడు కాలువలను మంత్రి ప్రారంభించారు. అనంతరం రూ. 10లక్షల టీటీడీ నిధులతో నిర్మించనున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులను పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు ప్రజలు కోరుకున్న అన్ని పనులను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఈపూరు గ్రామంలో 2019 నుండి ఇప్పటివరకు 3.23కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేపట్టినట్లు చెప్పారు. ప్రతి ఒక్క రోడ్డును సిమెంట్ రోడ్డుగా తీర్చిదిద్దామన్నారు. సైడు కాలువలు, తాగునీటి సౌకర్యం, మొదలైన మౌళిక వసతులను సమకూర్చామన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు. గ్రామాల్లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ సంక్షేమ ఫలాలను క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు చెప్పారు. మౌళిక వసతులతోపాటు గ్రామస్తులు కోరుకున్న ఆలయాలను టిటిడి సహకారంతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 60దేవాలయాల నిర్మాణాలను చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పోలిరెడ్డి చిన్నపురెడ్డి, నాయకులు అనంతరాజు వేణుగోపాల్‌రావు, పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, ప్రభాకర్‌నాయుడు, దువ్వూరు తేజారెడ్డి, జనార్ధన్, మురళీ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, గండవరం సుగుణ, జడ్పిటిసి వెంకట రమణయ్య, ఎంపీడీవోలు ప్రత్యూష, తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి, మండలస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు కొడవలూరులో జగనన్నకు చెబుదాం

**నెల్లూరు అర్బన్, అక్టోబర్26, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మండలస్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమాన్ని శుక్రవారం కొడవలూరులో నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. కొడవలూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1:30గంటల వరకు ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొడవలూరు మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయాలని ఆయన కోరారు. కొడవలూరు మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## 28న జెడ్‌పీలో సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశం

**నెల్లూరు అర్బన్, అక్టోబర్26, ప్రభాతవార్త** జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (డిడిసిఎమ్‌సి) సమీక్షా సమావేశం, ఆ కమిటీ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సమావేశపు మందిరం నందు ఈ నెల 28న ఉదయం 10:30గంటలకు జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలపై అధికారులతో ఎంపీ సమీక్ష చేస్తారని, సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని సీఈఓ తెలిపారు.

## ప్రతిభా అవార్డుకు ఎంపికైన ప్రణీతదేవి



**బుచ్చి అక్టోబర్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీవివేకానంద ఇం గ్లీషు మీడియం స్కూల్‌కి చెందిన 8 వతరగతికి చెందిన ఎం. పెం చల ప్రణీతదేవి ప్రతిభా అవార్డకు ఎంపికైయ్యారు. మనసంస్కృతి ( ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)లో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన తెలుగు ,హిందీ ప్రతిభ పరీక్షలలో ప్రణతి ఎంపికైయ్యారు. వీరికి నవంబర్ 2న తెలంగాణా సారస్వతపరిషత్ హైదరాబాద్ నందు ముఖ్య అతిధుల చేతులు మీదుగా అవార్డులు అందజేయనున్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రణతీదేవిని అభినందించారు.

## పెనుబల్లిలో ఘర్షణ 5 మందికి గాయాలు

**బుచ్చి అక్టోబర్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. ఇరువర్గాలకు చెందిన 5 మందికి తీవ్రగాయాలు కావడంతో వారిలో కొంతమందిని ప్రభుత్వ వైద్యశాలకు, మరికొంతమందిని కార్పోరేటు వైద్యశాలకు తరలించినట్లు తెలిసింది. ఈఘర్షణ ఇటీవల కొంతమంది వైసిపి తీర్థం పుచ్చుకున్న నేపద్యం లోజరిగినట్లు తెలుస్తోంది. మొదట ప్లెక్స్ దగ్గర ప్రారంభం అయిన ఈఘర్షణ చిలికి చిలికి గాలివానగా మారింది. సిపిఎం పార్టీకి చెందిన వ్యక్తులకు, వైసిపికి చెందిన వ్యక్తులలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోగా తీవ్ర గాయాలు అయాలైన వారిని వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి కాకాణికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి అక్టోబర్26 ప్రభాతవార్త** కావలి రూరల్ మం డలం రుద్రకోట జాతీయ రహదారి ప్రక్కన 5ఎకరాల సువిశాల విస్తీర్ణంలో నిర్మించిన ప్రాంతీయ రవాణాశాఖ నూతన కార్యాలయ భవనాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కె టింగ్ అండ్ ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖామా త్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించేందుకు గురువారం కావలి పట్టణా నికి విచ్చేసిన సందర్భంగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆ యనకు ఘనంగా స్వాగతం పలికి ఆయనకు పూల బొకేను అందచేసి, దుశ్శాలువాతో సత్క రించారు. అ నంతరం వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు మంత్రి కాకాణిని సత్కరించారు.

## దొంగతనం చేస్తూ అడ్డువచ్చిన వృద్ధమహిళను హత్యచేసిన వ్యక్తి అరెస్టు





**కావలి అక్టోబర్26 ప్రభాతవార్త** కావలి రెండవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ఈ నెల 22వ తేదీన దొంగతనం చేస్తూ అడ్డుగా వచ్చిన వృద్ధ మహిళ మంచాల రమణమ్మ(85)ను హత్యచేసిన కేసులో దగదర్తి మండలం అనంతవరం పం చాయితీ లయన్స్ నగర్ గ్రామానికి చెందిన తిరు పతి వరప్రసాద్‌ను అరెస్టుచేసి అతనివద్ద నుండి బంగారు నల్లపూసల దండ, బంగారు నక్లెస్, రెండు జతల కమ్మలు రూ. 1,64,000లు విలు వ కల్గిన సుమారు 5 సవర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని కావలి డియస్పీ వెంకటరమణ తెలియచేశారు. కావలి డియస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డియస్పీ వెంకటరమణ మాట్లాడారు. తిరుపతి వరప్రసాద్, కావలిలో డిగ్రీ చదివి ఫెయిల్ అయ్యి అతను ఎవరైనా ఇల్లు మారేటపుడు ఆ వస్తువుల ప్యాకింగ్ పనులకు వెళుతుండేవాడని, ఆ విధంగా ఇళ్లల్లో వారితో పరిచ యమై వారి ఇంటిని అతను గమనిస్తూ ఉండేవాడని తెలియచేశారు. ఆయన అవసరాలు మరియు ఇబ్బం దులు తీర్చుకునేందుకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో అతను ఎలాగైనా అడ్డదారిలో డబ్బు సంపాదించాలని ఒక పథకం పన్ని అతను ఇంటిలోని సామాను ప్యాకింగ్ చేసే సమయంలో మహిళలు బీరువా తాళాలు ఎక్కడ పెడుతారో అవగాహన తెచ్చుకుని దాని మేరకు ఫోరెన్సిక్ వాళ్లకు దొరక్కుండా ఎలా దొంగతనాలు చేయాలో అని యూట్యూబ్ వీడియోలు చూసి ఒక అవగాహన తెచ్చుకోవడం జరిగిందన్నారు. అదే క్రమంలో ఈ నెల 22వతేదీ కావలి జనతాపేటనార్త్ ఒకటవ వీధి ఆంజనేయస్వామి గుడి సమీపంలోని మంచాల మాల్యాద్రి ఇంటికి వెళ్లగా ఆయన వాకింగ్‌కు ఆయన భార్య మంచాల భారతి సత్స ంగానికి వెళ్లడం గమనించి వాళ్ల ఇంటిలోకి వెళ్లి పైన ఉన్న బెడ్‌రూమ్‌వద్దకు వెళ్లి బెడ్‌రూమ్‌లో ఉన్న హ్యాండ్‌బ్యాగ్‌లోని తాళాలు తీసుకుని బీరువా తెరిచి అందులో ఉన్న బంగారు నగలను దొంగలించి యధావిధిగా బీరువా తాళాలువేసి మళ్లీ ఆ తాళాలను అదే హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టి ఎవరికి అనుమానం రాకుండా కిందికి రావడం జరిగిందన్నారు. క్రిందకు వస్తూ ఉండగా క్రింద హాలులో ఉన్న మంచాల రమణమ్మ తిరుపతి వరప్రసాద్‌ను చూసి గుర్తుపట్టగా అతను ఆమె అందరికి చెప్పేస్తుందని భయపడి అతని వెంట తెచ్చుకున్న సుత్తి తీసుకుని ఆమె తలపై బలంగా కొట్టగా ఆమె స్పృహ కోల్పోయి దివాన్‌కాట్‌పై పడిపోవడంతో బంగారం తీసుకుని పారి పోవడం జరిగిందన్నారు. ఇళ్లల్లో ఒంటరిగా ఉన్న ఆడవాళ్లను, ముదుసలివాళ్లను గమనిస్తూ వారి ఇళ్లల్లోకి అక్రమంగా ప్రవేశించి బంగారం దొంగతనం చేసి అడ్డువస్తే ఎవరినైనా కొట్టి, చంపే ప్రయత్నం చేసిన తిరు పతి వరప్రసాద్‌ను శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా యస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వరరెడ్డి కావలి డియస్పీ ఎం వెంకటరమణ పర్యవేక్షణలో కావలి టూటౌన్ ఇన్స్‌పెక్టర్ సుధాకరరావు మరియు సిబ్బంది ముద్దాయిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్‌రావు, ఎస్ఐ గోపీక్రిష్ణ మరియు టూటౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా విష్ణుసహస్రనామ పారాయణం

**కోవూరు, అక్టోబర్26 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో భక్తులు విష్ణుసహస్రనామ పారాయణంను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం భక్తులంతా ఆలయ ప్రాంగణంలో చేరి ఈ పారాయణాన్ని కడు కమనీయంగా ఆలపించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామి, భక్తులు ఉన్నారు.

